క్లుప్తంగా

బోధనలో మెలకువలు పాటించాలి

భైంసాటౌన్: విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా ఉపాధ్యాయులు బోధనలో మెలకువలు పాటించాలని శ్రీ సరస్వతీ విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి కిషన్ అన్నారు. పట్టణంలోని గుజిరిగల్లి పాఠశాలలో ఉపాధ్యాయులకు శనివారం నిర్వహించిన ఒకరోజు శిక్షణలో ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ రకాల మెలకువలు పాటిస్తూ, కృత్యాల ఆధారంగా బోధన నిర్వహించాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు, దేశభక్తి పెంపొందించేలా బోధనాంశాలు ఉంటాలన్నారు. కార్యక్రమంలో ప్రభంధకారిణి సభ్యులు శ్రీధర్, కాశీనాథ్, సుదర్శన్, గోపాల్ కిషన్, సురేష్, రాజేశ్వర్, శివకుమార్, అజయ్, రాంమోహన్, గంగాధర్, ప్రధానాచార్యులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న మోహన్‌రావు పటేల్

కుంటాల: మండలంలోని వెంకూర్ గ్రామానికి చెందిన సిందే శ్యామ్‌రావు పటేల్ శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావు పటేల్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

ఆర్థికసాయం



నర్సయ్యను పరామర్శిస్తున్న స్నేహితులు

కుంటాల: మండల కేంద్రానికి చెందిన వడ్ల ధర్మన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన కుమారుడు నర్సయ్యను 1993–94 బ్యాచ్ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు శనివారం పరామర్శించి రూ.6వేల నగదును అందజేశారు. పంచాయతీ కార్యదర్శి చాట్ల గాయత్రి, తాటి శివ, కుమ్మరి సాయన్న, దోనిగామ రమేశ్ తదితరులు ఉన్నారు.

'కార్యదర్శిపై చర్య తీసుకోవాలి'

కడెం: మండలంలోని లింగాపూర్‌కు చెందిన నేదూరి రాజు వృద్ధాప్య పింఛన్ తొలగించిన పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు శనివారం ఆరోపించారు. 2021లో రాజు బతికుండగానే మరణించినట్లు కార్యదర్శి రిపోర్ట్ ఇవ్వడంతో పింఛన్ కట్ అయిందని పేర్కొన్నారు. పింఛన్ కోసం రెండేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరిగిన నేదూరి రాజు సెప్టెంబర్‌లో మరణించిందన్నారు. కార్యదర్శిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

భైంసాటౌన్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు డీఈఈ శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

ఉపాధి పనుల పరిశీలన

తానూరు: ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలోని ఎల్వి, ఝరి(బి), జౌలా(బి), సింగన్‌గాం గ్రామాల్లో 2022–23 సంవత్సరంలో చేపట్టిన పనులను శనివారం సామాజిక తనిఖీ బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా చేపట్టిన పనుల వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఏర్పాటు చేసుకున్న ఫాంపాండ్ కొలతలు తీసుకున్నారు. గ్రామాల్లో చేపడుతున్న నర్సరీ పనులు పర్యవేక్షించి నివేదికలు తయారుచేశారు. ఏపీవో గంగాధర్, డీఆర్పీలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

నార్నూర్: మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రాంబాబు మాట్లాడుతూ.. మండలంలో మొత్తం ఐదు బృందాలుగా ఏర్పాటు చేసి, సికిల్‌సెల్ వ్యాధిపై రక్తపరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ సోమవారం, మంగళవారం, గురువారం, శుక్రవారం సికిల్‌సెల్ పరీక్షలు చేస్తామన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ చౌహాన్, హెచ్‌ఈ నాందేవ్, ప్రధానోపాధ్యాయుడు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



లోకేశ్వరంలో కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భైంసాటౌన్/నర్సాపూర్(జి)/ఖానాపూర్/కడెం/కుంటాల/సారంగపూర్/లక్ష్మణచాంద/లోకేశ్వరం/దిలావర్‌పూర్/నిర్మల్‌చైన్‌గేట్: సోనియాగాంధీ జన్మదిన వేడుకలను జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమంలో పార్టీనేతలు కేక్ కట్ చేశారు. భైంసాలో జరిగిన వేడుకల్లో నాయకులు కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పుకున్నారు. మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్‌రావు పటేల్ పిలుపు మేరకు జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో నాయకులు సింధే ఆనందరావు, ఓం ప్రకాష్, శంకర్ చంద్రే, పట్టణ అధ్యక్షులు భూమన్న, ఎన్‌ఎస్ యూఐ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజద్ షేక్, మైనార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

- నిర్మల్‌లో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు ఆధ్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం జనరల్ ఆసుపత్రి, జిల్లా ప్రసూతి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.
- నర్సాపూర్(జి)లో నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం 30 పడకల సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు అజీమ్, ఉమా మహేశ్వర్, ప్రవీణ్‌రెడ్డి, శ్యామ్ రెడ్డి, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.
- ఖానాపూర్‌లో జగన్నాథ్‌రావు చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. సోనియాగాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం, పట్టణాధ్యక్షుడు నిమ్మల రమేష్, మండల కార్యదర్శి షబ్బీర్‌పాషా పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు తోట సత్యం, అమానుల్లాఖాన్, రాజు నాయక్ ఉన్నారు. అదేవిధంగా బాద న్కూర్తి పంచాయతీ పరిధి చింతల్‌పేట్‌లో సో నియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశా రు. లక్ష్మీరాజం, ఎస్‌కే సజ్జు, బొడ్డు నర్సయ్య, జెట్టి రమేశ్, సాగర్, అడ్వాల నాగరాజు, సురేశ్, హరి, నాగరాజు, శ్రీకాంత్, మహేశ్, భూమశంకర్, శరత్ ఉన్నారు.
- కడెంలో తెలంగాణ ఏర్పాటు చేసిన సోనియాగాంధీకి రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చి బహుమానంగా అందించామని ఎంపీపీ అలెగ్జాండర్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మండల అధ్యక్షుడు మల్లేశ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, సర్పంచ్ నరేందర్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శంకర్ ఉన్నారు.
- కుంటాల మండలకేంద్రంతోపాటు ఓలా గ్రామాల్లో జరిగిన వేడుకల్లో సింగిల్ విండో మాజీ చైర్మన్ లక్ష్మణ్, మైనార్టీ నాయకుడు ఎండీ యూనుస్, నాయకులు చిప్ప గజేందర్, రాంచందర్, గజ్జయ్య, గజేందర్, భోజన్న అబ్దుల్ వహీద్, దేవదాస్, మారుతి పటేల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.
- సారంగపూర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద నాయకులు కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, నాయకులు వెంకటరమణారెడ్డి, సయ్యద్ అక్బర్ ఉన్నారు.
- లక్ష్మణచాందలో జరిగిన వేడుకల్లో నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు. మండల అధ్యక్షుడు రాజేశ్వర్, నాయకులు రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నాయకులు ఈటెల శ్రీనివాస్, నాగేష్, ప్రభాకర్, రవి పాల్గొన్నారు.
- లోకేశ్వరంలోని భగత్‌సింగ్ చౌరస్తాలో పార్టీ నేతలు కేక్‌కట్ చేశారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షఫీ, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ఇమ్రాన్ ఉన్నారు.
- దిలావర్‌పూర్‌తోపాటు సిర్గాపూర్, తదితర గ్రామాల్లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో రమణ, సాగర్‌రెడ్డి, కట్కం రాజారెడ్డి, సయ్యద్ యూసుఫ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు.



కడెంలో..



కుంటాలలో..



ఖానాపూర్: వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



నిర్మల్‌లో కేక్ కట్‌చేస్తున్న శ్రీహరిరావు



భైంసాలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నర్సాపూర్(జి): కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



లక్ష్మణచాందలో..



ఖానాపూర్: రోగులకు పండ్లు పంపిణీ చేస్తూ..

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి



విద్యార్థుల ప్రదర్శనలను తిలకిస్తున్న కలెక్టర్

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్‌పై అవగాహన పెంపొందించుకుని నూతన ఆవిష్కరణలతో భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌కు ముఖ్య అతిథిగా హాజరై డీఈవో ప్రణీతతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. తమ కూతుళ్లు ఒకటో తరగతి చదువుతునన రిత్విక గాలి పీడన ప్రభావాన్ని చూపే ప్రాజెక్టను తయారు చేయగా.. చిన్న కూతురు ఎల్‌కేజీ చదువుతున్న నిర్విక ప్రదర్శించిన ప్రాజెక్టలను కలెక్టర్ సతీమణి శ్రీజతో కలిసి తిలకించారు. వారి ప్రదర్శనలపై సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టలను తిలకించి అభినందించారు. నిత్య జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో ఉందని, మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రఘు రమణ, పాఠశాల ప్రిన్సిపాల్ కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ శాఖ కేటాయింపుపై హర్షం

కైలాస్‌నగర్: తెలంగాణ నూతన పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా సీతక్కను నియమించడం హర్షణీయమని జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, ప్రశాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యదర్శుల ఏళ్ల సమస్యల పరిష్కారం దిశగా మంత్రి సమ్మె సమయంలో తమకు హామీ ఇచ్చారని తెలిపారు. వాటిని నెరవేర్చేలా చర్యలు తీసుకుంటారనే ధీమా వ్యక్తం చేస్తున్నామన్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణం



ఎంబి: మందపల్లిలో పాల్గొన్న నాయకులు, మహిళలు

పెంబి: ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని శనివారం ప్రారంభించింది. జిల్లావ్యాప్తంగా మండలకేంద్రాలు, ఆయా బస్టాండ్లలో మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారు. మండల కేంద్రంతోపాటు మందపల్లిలో వచ్చిన పల్లె వెలుగు బస్సును కాంగ్రెస్ నాయకులు, మహిళలు పూలదండలతో అలంకరించి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో మండల అధ్యక్షుడు స్వప్నీల్ రెడ్డి, నాయకులు రమేష్, రాజన్న, శంకర్, భీంరావు పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో బస్సును కాంగ్రెస్ నేతలు ప్రారంభించారు. అనతంరం మహిళలతో సంబరాలు జరుపుకున్నారు. తర్వాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పురష్కరించుకుని కేక్‌కట్ చేశారు. నాయకులు గంగారెడ్డి తదితరులున్నారు.

కుంటాల: మండలంలోని గ్రామాల్లో బస్టాండ్‌లో మహిళలు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. బస్సులో ఉచితంగా ప్రయాణించడం ఆనందంగా ఉందని పలువురు మహిళలు పేర్కొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని పల్లె వెలుగు బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేశారు. మండల అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి, నాయకులు నారాయణ్‌రెడ్డి, అజీమ్, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న 44వ జాతీయ రహదారిలో ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలకు కాంగ్రెస్ నేతలు స్వీట్లు పంపిణీ చేశారు. పాక్‌పట్ల సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, వెల్మల్ ఉప సర్పంచ్ గడ్డం స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నరేశ్, సీహెచ్ గంగాధర్, బొడ్డు లస్మన్న, నర్సారెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు రోజుల్లో రెండు హామీలు నెరవేర్చిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేశ్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళల ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవంలో శనివారం వారు పాల్గొన్నారు. ఆర్టీసీ కంట్రోలర్, సిబ్బందిని సన్మానించి, మహిళలను బస్సులోకి స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ వంద రోజుల్లో మిగతా హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నాయకులు షబ్బీర్ పాషా, గంగనర్సయ్య, మజీద్, జహీర్ హైమద్, సలీంఖాన్, తోట సత్యం, షౌకత్‌పాషా, కమటం రవీందర్, గోవింద్, సజ్జు, రాజేశ్వర్, ముషీర్, రాధ, శేషాద్రి, మహేశ్, కరిపె రాజు, బొడికె సంతోశ్, రమేశ్, ఖాజా ఉన్నారు.

కడెం: ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేసిందన్నారు. నాయకులు రహీం, బబ్లూ, చాంద్‌పాషా, తదితరులు ఉన్నారు.

దిలావర్‌పూర్: దిలావర్‌పూర్, న్యూలోలం, సిర్గాపూర్ బస్టాండ్ ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేశారు.

కుంటాల: మండలంలోని గ్రామాల్లో బస్టాండ్‌లో మహిళలు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. బస్సులో ఉచితంగా ప్రయాణించడం ఆనందంగా ఉందని పలువురు మహిళలు పేర్కొన్నారు.



ఖానాపూర్: పాల్గొన్న నాయకులు



ముధోల్: ఎడ్‌బిడ్‌లో ప్రారంభిస్తున్న నాయకులు




కుంటాల మండలం కల్లూర్‌లో..



సోన్ జాతీయ రహదారి వద్ద నాయకులు

తెల్లబోయిన పత్తి రైతు



లోకేశ్వరంలోని రైతు ఇంట్లో నిల్వ చేసిన పత్తి



పట్టోలిలో తెగుళ్లు సోకి ఎండిపోయిన పత్తి

- భారీ వర్షాలతో పంటలకు తెగుళ్లు
- ఆందోళనలో అన్నదాతలు

లోకేశ్వరం: ఈ సంవత్సరం పత్తి రైతులు కుదేలయ్యారు. వానాకాలం సీజన్ ప్రారంభం నుంచి భారీ వర్షాలు కురుస్తుండడంతో పంట ఎదుగుదల లోపించింది. పలు తెగుళ్లు సోకడంతో దిగుబడి గణనీయంగా తగ్గడంతో వారు తీవ్రంగా నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. అప్పు చేసి పత్తి సాగు చేస్తే ఎకరాకు 3 నుంచి 5 క్వింటాళ్ల దిగుబడి రావడంతో ఆవేదన చెందుతున్నారు. అకాల వర్షాలు, తెగుళ్లు సోకి మూడు క్వింటాళ్లు దాటలేదు. ఇందులో రెండు క్వింటాళ్ల పత్తిని తక్కువ ధరకే విక్రయించారు. పంట పెట్టుబడికి చేసిన చివరకు అప్పులే మిగులుతాయని వారు కన్నీటి పర్యంతమవుతున్నారు. కొందరు పత్తిలో కలుపు మొక్కలు తీయించడానికి కూలీల కొరత ఉండడంతో పంటను దున్నేశారు. ఆరుతడి పంటలు సాగు చేశారు.

మిగిలింది అప్పులే..

ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిశాయి. జిల్లాలోని రైతులు 61 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. దీనికి అనుగుణంగానే పెట్టుబడులు పెరిగాయి. దిగుబడి రాకపోవడంతో చేసిన అప్పులు అలాగే మిగిలాయి. కనీసం పెట్టుబడులు రాకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు. పంట సాగుకు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు కమీషన్ ఏజెంట్ల వద్ద తీసుకున్న అప్పులు ఎలా తీర్చాలో తెలియక వారు సతమతమవుతున్నారు.

ఈసారి పెరిగిన పత్తి ధర

ఎన్నడూ లేనివిధంగా భైంసా మార్కెట్ ప్రారంభంలో ఈసారి పత్తి ధర పెంచారు. పత్తికి 8 శాతం తేమ ఉంటే క్వింటాల్ ధర రూ.6,800 ఉంచి రూ.7,050 పలికింది. ప్రారంభంలో క్వింటాల్ రూ.12 వేలు ఇవ్వాలని రైతులు కోరారు. తగ్గిన దిగుబడులతో వారికి కనీసం పెట్టుబడులు మిగలని పరిస్థితి. పంటకు ధర రోజురోజుకు పడిపోవడంతో రైతులు ఇంట్లోనే పత్తి నిల్వలు చేస్తున్నారు.

దిగుబడి రాలేదు



వానాకాలం సీజన్‌లో పత్తి పంట నష్టం వాటిల్లింది. ఆశించిన దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయాం. ఈ ఏడాది మొదటి నుంచే పంటలకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి.

– సంజీవ్‌రెడ్డి, ధర్మోర

దిగులుగా ఉంది



రెండేళ్లపాటు పత్తి దిగుబడి బాగా వచ్చింది. ఈ ఏడాది పత్తి సాగు చేశాను. వర్షాలకు పంటకు తెగుళ్లు సోకడంతో నష్టం వాటిల్లింది. పెట్టుబడులు వస్తాయె లేదోనని దిగాలుగా ఉంది.

– శ్రీనివాస్, గొడిసెరా

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పత్తి పంట విత్తే ముందు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఈ ఏడాదిలో భారీవర్షాలకు ఎండుతెగుళ్లు సోకి పంట ఎదగలేక దిగుబడులు తగ్గాయి. తెగుళ్ల నివారణకు రైతులు వ్యవసాయ సూచనలు పాటించాలి.

– అంజిప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి

అయ్యప్పస్వామి పల్లకి ఊరేగింపు

తానూర్: మండలంలోని కప్పర్ల గ్రామంలో శనివారం అయ్యప్పస్వామి పల్లకిని శనివారం ఊరేగించారు. ఊరేగింపులో కప్పర్ల, జామిడి, నిపాని, తాంసి, పిప్పల్‌కోటి గ్రామాలకు చెందిన అయ్యప్ప దీక్షాదారులు పాల్గొన్నారు. మహిళలు మంగళ హారతులతో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో గ్రామం మార్మోగింది. కార్యక్రమంలో గురుస్వాములు సతీష్, మధుకర్, సర్పంచ్ సదానంద్, మార్కెట్ డైరెక్టర్ మహేందర్, స్వాములు పాల్గొన్నారు.



పల్లకిని ఊరేగిస్తున్న అయ్యప్పస్వాములు ➤

దిగాలుగా ఆటోవాలాలు!



కుంటాల: రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యార్థం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించింది. దీంతో ఆటోలో ఎవరు ఎక్కక, గిరాకీలు లేదు. కుంటాలలో ఆటోవాలాలు ఇలా దిగాలుగా కూర్చున్నారు.